## ముమ్మరంగా వాహనాల తనిఖీ.. రూ. 20లక్షలు స్వాధీనం


20 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**జహీరాబాద్, నవంబరు 5,ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలపరిధిలోని మాడ్గి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. ఆదివారం మహా రాష్ట్రలోని ఉమ్మర్గా నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న ఇన్నోవా వాహనాన్ని చిరాగ్‌పల్లి పోలీసులు తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న 19 లక్షల 90 వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న నగదును డిజిసి సంగారెడ్డికి తరలించనున్నట్లు ఎస్ఐ వివరించారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఓట్ల లెక్కింపు వరకు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో భాగంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఓట్ల లెక్కింపు వరకు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. డిసెంబర్ 3 వరకు ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలు ఎవరూ ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని సూచించారు. ఓట్ల లెక్కింపు తర్వాత తిరిగి ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందన్నారు.

### ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహణ

**చిన్నశంకరంపేట, నవంబర్ 5,ప్రభాతవార్త:** ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల పర్యవేక్షకుడు ఎక్స్ పాండిచర్ తెలిపారు. ఆదివారం చిన్నశంకరంపేటలో వాహనాలను తనిఖీ చేశారు. ఎవరైన 50వేల పైగా నగదును తీసుకెళ్ల వద్దని సూచించారు. మద్యం,డబ్బు తరలిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా 12 టీంలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు నాయకుల కదలికలు, ఎన్నికల నిర్వహన తీరుపై సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జిల్లా అధికారులు సంజీయ్‌కుమార్,తిరుమలేష్‌గౌడ్‌లు ఉన్నారు.


పోలింగ్ స్టేషన్లు, బూత్‌లను పరిశీలిస్తున్న ఏసీపీ సురేందర్‌రెడ్డి

### పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఏసీపీ సురేందర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికల్లో భాగంగా అదివారం జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ బూత్‌లను సిద్దిపేట ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి, టూ టౌన్ సీఐ రవికుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్‌లతో పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ సురేందర్‌రెడ్డి హెచ్చరించారు.

### అభ్యర్థుల ఖర్చులను జాగ్రత్తగా పరిశీలించాలి

**ఎన్నికల వ్యయ పరిశీలకులు జయేకర్**


ఎన్నికల అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న జయేకర్

**జోగిపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కాగా లెక్కించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు జయేకర్ అధికారులకు సూచించారు. ఆదివారం జోగిపేటలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందోలు నియోజకవర్గ ఎన్నికల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో అన్ని అధికారుల బృందాలకు ఎన్నికల ఖర్చుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వివరాలను సూచించారు. ఎన్నికలు ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఇందులో ఆర్వో పాండు, పలు ఎన్నికల అధికారుల బృందాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి కె.హెచ్.మునియప్ప**


సమావేశంలో మాట్లాడుతున్న మునియప్ప

**నారాయణఖేడ్, నవంబర్ 5 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎఐసీసీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి కె.హెచ్. మునియప్ప అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని పట్లోళ్ల కిష్టారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 75 సీట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, షాదుల్లా, వెంకట్‌సాగర్, చిన్న లక్ష్మన్‌సేట్, లోకేష్‌రెడ్డి, గుండేరావు, ప్రభాకర్‌రెడ్డి, సంగన్న, శంకర్, శివాజీ పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, రాములు అతిమ్యాల్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో కెసిఆర్ పాలనను అంతమొందిస్తాం

**-బిజెపి గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్**

**ములుగు, నవంబర్ 5 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రాబోతుందని గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ములుగు మండలం కొక్కొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ, పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శామీర్‌పేటలోని ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కెసిఆర్ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత బిజెపి పార్టీ తీసుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా యువత కృషి చేయాలని కోరారు. అప్పుడే సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మీ అందరికి న్యాయం జరిగేవిధంగా నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్‌గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లేశ్, కార్యదర్శి భాస్కర్ యాదవ్, ఓబిసి జిల్లా కార్యదర్శి తలారి లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్

# రైతులను అడ్డా కూలీలుగా మార్చిన సిఎం కెసిఆర్

**-30న వేసే ఓట్లతో కెసిఆర్‌కు దిమ్మతిరగాలి**
**-సర్వే సంస్థలకు అందని రిపోర్టు ఈ ఎన్నికల్లో రాబోతుంది**
**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్**


మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**గజ్వేల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):**

బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని అధిష్టానం ప్రకటించిందని హుజురాబాద్ ఎమ్మెల్యే, గజ్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఎస్ కన్వెన్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్‌లో బిజెపి పార్టీలోకి వలసలుగా వస్తున్నారని, సిఎం కెసిఆర్‌పై అసంతృప్తియే దీనికి కారణమన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకొని జీవనం గడుపుతున్న నిరుపేదల భూములు లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకున్నారని మండిపడ్డారు. తల్లిని, పిల్లను విడగొట్టినట్లుగా గ్రామాన్ని భూములను విడగొట్టి రైతులను అడ్డమీది కూలీలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది కాదా అన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని, పరిశ్రమలు పెడతామని చెప్పి వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలకు మీరు ఏది ఇచ్చినా అన్నం పెట్టినా, డబ్బులు ఇచ్చినా తీసుకుంటారు కానీ కెసిఆర్‌ను కసితో ఓడగొట్టడం ఖాయమన్నారు. కెసిఆర్ ఓడిపోతేనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఈనెల 30న వేసే ఓట్లతో కెసిఆర్‌కు దిమ్మ తిరగాలన్నారు. ఇప్పుడు మీకు సమయం వచ్చింది, వారు ఎంత ఇచ్చినా తీసుకోండి, ఓట్లు మాత్రం ధర్మానికి వేయించాలని అన్నారు. కెసిఆర్‌ను మరోసారి గెలిపిస్తే ప్రజల బతుకు అదోగతి అవుతుందన్నారు. సర్వే సంస్థలకు అందని రిపోర్టు ఈ ఎన్నికల్లో రాబోతుందని, నూటికి నూరు శాతం గజ్వేల్‌లో గెలిచేది భారతీయ జనతా పార్టీయే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో కెసిఆర్ బాధితులు ఉన్నారని, రేపు జరిగే ధర్మ యుద్ధంలో యుద్ధం కెసిఆర్‌కు ప్రజలకు మాత్రమేనని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

**బిజెపిలో భారీగా చేరికలు**

గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలోచేరారు. ఆదివారం మధ్యాహ్నం నుండి ఈటల రాజేందర్ గజ్వేల్ పట్టణంలోని ఎస్ కన్వెన్షన్‌హాల్‌లో ఉండగా వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాలకు చెందిన కార్యకర్తలు బిజెపి కండువా కప్పుకున్నారు.

**7న ఈటల నామినేషన్**

గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి ఈనెల 7వ తేదీ మంగళవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే 9వ తేదీన హుజూరాబాద్‌లో నామినేషన్ వేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధరం గురువారెడ్డి, ఉప్పల మధుసూదన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర నాయకులు జశ్వంత్‌రెడ్డి, నలగామ శ్రీనివాస్, మనోహర్ యాదవ్, కుడిక్యాల రాములు, పేర్ల శ్రీనివాస్, బండారు మహేష్, గొడుగు రాజు పాల్గొన్నారు.


అక్రమ నిర్మాణాల దృశ్యం

**కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో**

## కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

**-చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**
**-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం**

**అమీన్‌పూర్, నవంబర్5 ప్రభాతవార్త:** అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆంక్షలు ఉన్నా, మా ఇష్టం అంటూ నిర్మాణదారులు యాదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 947/4 సర్వే నెంబరు గల వివాదంలో ఉన్నటువంటి భూమిపై నేటికీ కోర్టులో కేసులు కొనసాగుతున్నాయి. ఈ భూముల్లో నిర్మాణాలు చేయడానికి స్థానిక మున్సిపాలిటీ ద్వారా టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు పొందడానికి ఎటువంటి ఆస్కారం లేనప్పటికీ నిర్మాణాలు ఏ అనుమతులతో కొనసాగుతున్నాయయో ప్రశ్నార్థకంగా మారింది. అక్రమ నిర్మాణాల విషయం మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణదారులకు మున్సిపల్ అధికారులు కొమ్ము కాస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వివాదాస్పద భూముల్లో కొనసాగుతున్న నిర్మాణాలను తొలగించి అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇదే భూ వివాదంలో ఫైనల్ డిగ్రీ పొంది కోర్టు తీర్పును అమలు చేయడానికి న్యాయస్థానాన్ని ఆశ్రయించినటువంటి వర్గం తెలిపింది.

### రాణాపూర్‌లో అక్రమ వెంచర్లపై చర్యలకు డిమాండ్


రాణాపూర్‌లో అక్రమంగా వెలుస్తున్న వెంచర్లు

**మనూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాణాపూర్‌లో కుంట కట్టను ఆక్రమించుకుని అక్రమంగా వెంచర్లు వేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవం పట్ల తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆదివారం గ్రామస్థులు స్థానిక విలేఖరులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా రానాపూర్ గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని హనుమాన్ ఆలయం వెనుక భాగంలో మూడు ఎకరాలలో ఒక గుంట కట్ట ఉంది. అట్టి భూమిలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి సదరు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లు వేయడం ప్రారంభించారన్నారు. కుంట కట్టను ఆక్రమించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తథ్యం

**సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలం**
**మెదక్‌లో అభివృద్ధి శూన్యం**
**కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శ**


కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రీధర్‌రెడ్డి

**రామాయంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :**

నవంబరు 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని, తద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాట చేయడం జరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటాపూర్ శ్రీధర్‌రెడ్డి,ఎనిశెట్టి అశోక్ గుప్తా, సుంకోజు దామోదర్ తెలిపారు. ఆదివారం నాడు వారు మాట్లాడుతూ తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వారు జోస్యం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రముఖ సంస్థలు చేస్తున్న సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనీ చెప్పడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని వర్గాల ప్రజలకు నమ్మకం ఉందని ఎన్నికల్లో సోనియమ్మ రుణం తీర్చుకుంటారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకిరాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన హామీలన్నింటినీ నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి రామాయంపేటకు చేసింది ఏమి లేదని వారు దుయ్యబట్టారు. ఎమ్మెల్యే పద్మ రామాయంపేట మండల కోనాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అయినా సొంత మండలాన్ని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నీరాజనాలు పలుకుతున్నారని, తమ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి రాలేమని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలిసిపోయిందని, అందుకే తమ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావును ప్రచారంలో అడ్డుకోవాలని చూస్తున్నారని వారు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచాం చేసుకోవచ్చు అన్న ఇంగిత జ్ఞానం కూడా ఆపార్టీ నేతలకు లేదన్నారు.

## అభివృద్ధి ప్రధాత కెసిఆర్ గెలుపు తథ్యం

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి దేవేందర్‌రెడ్డి**


తిమ్మారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**కొండపాక, నవంబర్ 5, ప్రభాతవార్త :** అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్‌ను మారోసారి గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఉమ్మడి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో సర్పంచ్ మల్లమారి రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సాగు, తాగు నీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్‌ను మారో సారి గెలిపించుకొని తెలంగాణ రాష్ట్రం అభివృద్ది చేసుకుందామని పిలుపు నిచ్చారు. కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్ కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచులు చిట్టి మాధురి, కనకయ్య, బారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రాధకిషన్‌రెడ్డి, అనంతుల పద్మ, నరేందర్, సురేందర్, సర్పంచ్ అరెపల్లి మహదేవ్, సున్నం భాస్కర్, ఎంపిటిసి సాయిబాబా, మల్లేశం, లింగం గౌడ్, కనకసేన, నల్మస్ వెంటటేశం, ఎంపిటిసి గురజాడ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి హరీష్‌రావును కలిసిన పట్నం రవితేజ


మంత్రి హరీష్‌రావును కలిసినిన పట్నం రవితేజ

**సంగారెడ్డి టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆదివారం బిఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంగారెడ్డి స్థానం నుంచి చింత ప్రభాకర్‌ను శాసన సభ తలుపులు తట్టేల ఆశీర్వదించి పంపేలా అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని మంత్రి రవితేజకు సూచించారు. నియోజకవర్గంలోని యువతకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో గుర్తింపు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని పట్నం రవితేజ మంత్రి దృష్టికి తేగా సానుకూలంగా మంత్రి స్పందించినట్లు పట్నం రవితేజ వివరించారు.

# ఎమ్మెల్యే పద్మారెడ్డి హయాంలో అభివృద్ధి శూన్యం

**కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావును ఆశీర్వదించండి**
**టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచంద్రగౌడ్**


మాట్లాడుతున్న పల్లె రామచంద్రగౌడ్

**రామాయంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :**

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హయాంలో నియోజకవర్గం పూర్తిగా వెనకబడి పోయిందని, ఏ గ్రామంలో కూడా ఎంతమాత్రం అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ విమర్శించారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో అనుచరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు అభివృద్ధి పనుల విషయంలో ఉత్తుత్తి ప్రోసీడింగులు ఇచ్చి కాలయాపన చేసిందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఉన్న ఏ ఒక్క గ్రామంలో కూడా దవాఖాన, పాఠశాల, పిహెచ్‌సి సెంటర్లు నిర్మించిన పాపాన పోలేదు అన్నారు.ఎమ్మెల్యే సొంత మండలం రామాయంపేటలో ఉన్న గ్రామాల్లో ఇంతవరకు డబుల్‌బెడ్‌రూములు నిర్మించలేదన్నారు. ఆమె సొంత గ్రామంలో కూడా దళితబంధు ఇప్పించుకోలేని అసమర్థ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకుందని అన్నారు. అతి తక్కువ దళిత కుటుంబాలు ఉన్న శివాయిపల్లి గ్రామంలో 7 దళిత బంధు ఇచ్చి మొత్తం రామాయంపేట మండలంకు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుందని తెలిపారు. దళిత జాతిని ఆమె పూర్తిగా విస్మరించిందన్నారు. రామాయంపేటలో ఇంతవరకు బస్సుడిపో నిర్మాణం జరగలేదన్నారు. గతంలో ఇక్కడి బస్సు స్టేషన్లో ముగ్గురు కంట్రోలర్లు ఉంటుండగా ప్రస్తుతం ఒక్క కంట్రోలర్‌తో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాను అని చెప్పి ఇంతవరకు పూర్తి చేయలేదని తెలిపారు. డిప్యూటి స్పీకర్ హోదాలో ఇచ్చిన హామీలు బూడిదలో పోసిన పన్నీరుల మిగిలిపోయాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే పద్మమకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపిస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు ఆలోచించి కాంగ్రెస్‌అభ్యర్థి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లన్నగారి నాగులు, జిల్లా కన్వీనర్ కంభంపాటి విప్లవ్‌కుమార్ రావు, సీనియర్ నాయకులు దోమకొండ యాదగిరి సాగర్, జిల్లా మైనార్టి సీనియర్ నాయకులు జహీర్, పార్టీ జిల్లా కార్యదర్శి బైరం కుమార్, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్దరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగర్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గావు భాస్కర్, ఓబీసీ మండల నాయకులు సత్యం, మండల యూత్ నాయకులు రెడ్డమైన నరేష్‌తో పాటు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదరించండి.. అభివృద్ధి చేస్తా...

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు**

**చిన్నశంకరంపేట, నవంబర్ 5,ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం నాడు మండల పరిధి ఖాజాపూర్,కుమ్మరిపల్లి,రామాయపల్లి,శాలీపేట,చెన్నాయిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతా అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే మాటలు మాటలను తగ్గించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందరిగౌడ్,రామిరెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్ గంగా నరేందర్,శ్రీమన్‌రెడ్డి, రాజిరెడ్డి,యాదవరావు,కృష్ణాగౌడ్,రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు, వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు




సమావేశంలో మాట్లాడుతున్న అవతార్ మెహర్ బాబా కేంద్రశాఖ అధ్యక్షుడు రామకృష్ణయ్య

## విజయవంతంగా ముగిసిన అవతార్ మెహర్‌బాబా ఉత్సవాలు

**తన్మయత్వంలో బాబా ప్రేమికులు**

**రెండు రోజులపాటు నిర్వహణ.. వేలాదిమందికి అన్నదానం**

**రామాయంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో రెండు రోజులపాటు అవతార్ మెహర్‌బాబా ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. రామాయంపేటలో బాబా ప్రేమిక లందరూ కలిసి నూతనంగా అవతార్ మెహర్ బాబా భవనాన్ని నిర్మించుకొని ప్రారంభోత్సవం జరుపుకున్న విషయం పాఠకులకు తెలిసిందే.. బాబా ప్రేమికుల మధ్య శనివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేసుకున్నారు. శనివారం నుండి ఆదివారం సాయంత్రం వరకు నూతన భవనంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన బాబా ప్రేమికులతో భజనలు, ప్రసంగాలు, మహిళల గానాలు, కోలాటాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 9 గంటలకు సహవాస ప్రార్థనలు, హారతి, నమో మెహర్‌బాబాతో భజనలు, ప్రసంగాలు చేశారు. అవతార్ మెహర్‌బాబా భవనాన్ని ఆంధ్ర కేంద్ర అధ్యక్షులు బి. రామకృష్ణయ్య ప్రారంభించడం జరిగింది. మెహరాబాద్‌కు చెందిన మల్లిక్ బృందం, నాగపూర్‌కు చెందిన మాణిక్‌వుబాలే బృందం, హమ్మద్‌నగర్‌కు చెందిన మధుకర్ దాదర్, దీపక్ తాడె బృందం చేసిన భజనలు ఎంతగానో ప్రేమికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మెహర్‌ప్రసాద్‌రాజు, ఆజనార్ధన్‌రావు, మెహెర్‌నాథ్ కల్చూరి, శ్రీధర్, ఇందరూరి రామాగౌడ్, పి.బి. శ్రీశైలం, తోట శ్రీను, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, బచ్చు ప్రభాకర్, ఏలూరి రవి, ఎం శ్రీనివాస్, మురళి, రమణ, ఫోటో స్టూడియో బాలరాజు, తోట లక్ష్మీపతి, కందుకూరి నరసింహులు, కిరణ్, తోట కిరణ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. పలువురు చేసిన ప్రవచనాలు బాబా ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో బాబా ప్రేమికులు రామాయంపేటకు తరలించారు. సుమారు 400 మంది వరకు మహిళలు, 500 మంది వరకు పురుషులు హాజరు అయ్యారు. వీరందరికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడం కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు.



సమావేశంలో పాల్గొన్న బాబా ప్రేమికులు

## నేడు దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్‌లో ఈనెల 6న ఉదయం 9.30కి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల సంక్షేమ నాయకులు దండు శంకర్, కట్కూరి యాదగిరిలు తెలిపారు. అదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార శాఖ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో భూపతిరెడ్డి, బాలమణి, యాదగిరి, నారాయణ, నందం, కోటేష్, కైలాస్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు

**మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లిపై ఫోకస్**

**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త**

మజ్లిస్‌కు కంచుకోట పాతబస్తీ..ముస్లింలే ఆ పార్టీ ఓటు బ్యాంకు. అక్కడ ఏ పార్టీ పోటీచేసినా మజ్లిస్ చేతిలో ఓటమి ఖాయం. అలాంటి చోట పాగా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. మజ్లిస్, బిఆర్ఎస్ బంధాన్ని వ్యతిరేకి స్తున్న ముస్లింలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మజ్లిస్‌లో ఇంటిపోరు ను.. ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు హస్తం నేతలు ఫోకస్ చేశారు. దీంతో ఈసారి తమదే విజయం అనే ధీమాతో ఉన్న కాంగ్రెస్..పాతబస్తీలో మజ్లిస్‌కు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ముస్లింలు కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తున్నారని ఆపార్టీ ధీమాగా చెప్పుకుంటోంది.

మజ్లిస్ ప్రాతినిధ్యం వహించే ఏడు సీట్లలో కనీసం మూడైనా దక్కించుకోవాలని కాంగ్రెస్ వూహాత్మకంగా వ్యవహ రిస్తోంది. మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలమైన అభ్యర్థులను బరిలో దించి, ప్రచారాన్ని మొదలు పెట్టింది. మలక్‌పేట నుంచి షేక్ అక్బర్, కార్వాన్ నుంచి ఉస్మాన్ బిన్ మహమ్మద్ అలి హజ్రి, నాంపల్లి నుంచి మహ్మద్ ఫిరోజ్‌ఖాన్‌లను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. మజ్లిస్‌లో అసమ్మతి నేతలను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. పాతబస్తీలో ఇప్పటివరకూ ముస్లింలు మజ్లిస్‌కు సపోర్టుగా నిలబడుతూ వచ్చారు. అయితే ఈసారి అలా ఉండదంటున్నారు కొందరు కాంగ్రెస్ నేతలు.

మలక్‌పేట్, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రచారం మొదలుపెట్టింది. మలక్‌పేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై ఎంఐఎం నేతలు దాడికి యత్నించడం కలకలం రేపింది. మసీదు దగ్గర ప్రచారం చేస్తున్నారని ఎంఐఎం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే వీడియోలు పరిశీలించిన పోలీసులు ఎంఐఎం నేతలపైనే కేసు నమోదు చేశారు. అటు కార్వాన్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్‌ను ఎంఐఎం నేతలు అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొని, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కేంద్ర రాష్ట్ర బలగాలు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయ త్నం చేశాయి. ఈ క్రమంలో తమకు ప్రాణహాని ఉందని కాంగ్రెస్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి పాతబస్తీలో అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను బరిలో దించుతాయి. కానీ అక్కడ మజ్లిస్‌ని కాదని.. ప్రచారానికి వెళ్లాలంటేనే చాలా కష్టమని పలువురు పేర్కొంటున్నారు.

# ఎవరు ఎన్ని వెర్రివేశాలు వేసినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు

**కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవే వేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల పరిదిలోని గుమ్మడవెల్లి, అకులమైలారం, మీర్ఖాన్‌పేట గ్రామాలలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యాలయాలను ప్రారంబించి కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు తెలంగాణ ప్రజలు నమ్మి బిఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అధికారం ఇస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని విభజన హమీలను అమలు చేయడంలో కేంద్రంలో నరేంద్రమోధి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపైన ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారని ఎన్నికల ప్రచార కార్యక్ర మంలోబాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాలకు వెలితే బ్రహ్మరథం పడుతున్నారని అనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అకాంక్షలను గుర్తించి అనాడు కాంగ్రెస్ అధినేత్రి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అధి కారంలోకివచ్చిన ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలనుగాలికి వదిలిం దని ప్రజల గోడువినే నాదుడు లేకుండా పోయారన్నారు. తెలంగాణలో కేవలం కేసిఅర్ కుటుంబ పాలన సాగుతుం దన్నారు. ఈ పరిస్తితులు మారాలంటే ప్రజారంజక పాలన కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాదిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ విజయాన్ని సోనియాగాందికి కానుకగా ఇవ్వడం జరుగుతుందన్నారు. దానికోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలని ప్రజలవద్దకు వెల్లి పాలకుల వైఫల్యాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింమ్మరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ క్రిష్ణానాయక్, ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, దేవభాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి తో పాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



అకులమైలారం గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్



కందుకూరు మండలం లేమూరు గ్రామంలో బాజపా ఎన్నికల ప్రచారం

## నియంత పాలనకు చరమగీతం పాడుదాం బాజపాను గెలిపిద్దాం

**జిల్లా భాజపా అధ్యక్షులు బిఎన్ఆర్**

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** సోమ్మొక్కడిది సోకొక్కడిది అన్న చందంగా సిఎం కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యహరిస్తుందని జిల్లా బాజపా అధ్యక్షులు బొక్క నర్సింహ్మరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా మహేశ్వరం నియోజకవర్గం బాజపా అభ్యర్థి అందెల శ్రీరాములు తో కలిసి కందుకూరు మండలంలోని సరస్వతిగూడ, లేమూరు, తిమ్మాపురం, గుమ్మడవెళ్ళి గ్రామాలలో పార్టీ కార్యాలయాలను ప్రారంబించి బారీ ర్యాలీలను నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ది కార్యక్రమాలకు కేంద్రంలోని బాజపా నాయకత్వంలోని నరేంద్రమోది ప్రభుత్వం సమకూరుస్తున్న నిదులతో పేర్లు మార్చి పనులు చేపడుతు చేసే పనులు తమవిగా బిఅర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. ఈ రోజు గ్రామపంచాయతీలకు అందుతున్న నిదులు కేంద్రం అందిస్తున్నవేనని గ్రామాలలో మురుగు కాల్వలు, సిసి రోడ్లు, స్మశానవాటికలకు అందుతున్న నిదులు కేంద్రం నుండి వచ్చినవేనని పేర్కొన్నారు. ఇంకా జాతీయ రహదారులు వంటి అనేక పెద్ద నప్రాజెక్టులకు, పేదలకు ఇచ్చే సన్నబియ్యం సబ్సిడీ కేంద్రానివేనని పేర్కొన్నారు. ఇలా కేంద్రంనుండి పెద్దఎత్తున నిదులు సమకూర్చడం జరుగుతుందన్నారు. నిదులు నీల్లు నియామకాల పేరుతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిదులు కేసిఅర్ కుటుంబం జేబులో చేరుతున్నాయని, నీళ్ల పేరుతో నిదులు గుల్ల అయినాయని నియామకాలు అక్రమాలకు నిలయంగా మారాయని పేర్కొన్నారు. తెలంగాణలో నియంత పాలన అగాలంటే కేసిఅర్‌ను గద్దెదించాలని బిజెపిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములును గెలిపించి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపురం ముద్దుబిడ్డ కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డికి ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నియజకవర్గం కన్వీనర్ ఇ దేవేందర్‌రెడ్డి, పల్లె క్రిష్ణాగౌడ్, ఎంపిపి మందజ్యోతి పాండు, లక్ష్మన్, సాదమల్లారెడ్డి, కొంతం జంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, లతాబాబురావు, బాలరాజు, ఎల్లారెడ్డి, బిక్షపతి, రమేష్ గౌడ్, మహేందర్, అశోక్‌చ అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారు



ఇంటిటి ప్రచారంలో బాగంగా బిఅర్ఎస్ నాయకులు ప్రజలను కలుస్తున్న దృశ్యం

**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** పనిచేసే వారికి ప్రజలు పట్టం కడతారని మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో బిఅర్ఎసన ప్రభుత్వం ఈ ప్రాంతంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే సబితారెడ్డిని గెలిపిస్తాయని బిఅర్ఎస్ నాయకులు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వట్నాల శోభా ఈశ్వర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. బిఅర్ఎస్ అభ్యర్థి పి సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా గ్రామాల వారిగా నిర్వహించిన ఎన్కిల ప్రచారంలో వారు మాట్లాడారు. ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే అధర్షంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందం గా ఉన్నారని ప్రజలకు ఉపాది అవకాశాలు పెరిగాయన్నారు. మల్లీ కేసిఅర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. మంత్రి సబితారెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతానికి ప్రభుత్వం మెడికల్ కాలేజీ, మెట్రో రైలు, లాకాలేజీ, పరిశ్రమలు రానున్నాయని మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటేద్దా మహేశ్వరంను ప్రగతి బాటన నిలుపుదాం అన్ననినాదాలు ప్రజలతో కలిసి వినిపించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు పిఎసిఎస్ చంద్రశేకర్, చిరసాయిలు, లక్ష్మినర్సింహ్మారెడ్డి, గండునర్సింహ్మా, కాకిరాములు, క్రిష్ణారెడ్డి, లచ్చానాయక్, వెంకటేష్, అనంద్, మేఘనాద్‌రెడ్డి, పాండు, రాజేందర్‌రెడ్డి, రాజశేకర్‌రెడ్డి, గండు నర్సింహ్మా, విఘ్నేశ్వర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, గణేష్‌రెడ్డి, అశోక్, దీక్షిత్‌రెడ్డి, కార్తీక్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, శ్రీదర్, శేకర్‌రెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మిత్రుని కుటుంబసభ్యులకు రూ.లక్షా50వేల డిపాజిట్ బాండ్ అందజేస్తున్న దృశ్యం

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**వర్గల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం తునికిఖాత్సా గ్రామానికి చెందిన గుడ్ల వినయ్‌కుమార్‌గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తునికిఖాల్సా గ్రామంలో 2000-01 విద్యా సంవత్సరంలో వినయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు 10వ తరగతి విద్యనభ్యసించిన తోటి స్నేహితులు విషయం తెలుసుకొని వినయ్‌కుమార్‌గౌడ్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుడు వినయ్‌కుమార్‌గౌడ్‌కు ఇద్దరు కూతుర్లు ఉండడంతో వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం తలా కొంత జమచేసి రూ.లక్షా 50వేల ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్‌ను అతని భార్యకు అందజేసినట్లు తెలిపారు. అలాగే వారితో పాటు చదువుకున్న మరో మిత్రుడు మీనాజీపేట గ్రామానికి చెందిన కీసరి గణేష్ పక్షవాతంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి రూ.20,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నాగేష్, నర్సింగరావు, శ్రీనివాస్, గణేష్, రవీందర్, ప్రవీణ్, అంజిరెడ్డి, బీరమ్మ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన కోరంపల్లి లక్ష్మీ గుండెపోటుతో శనివారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎర్రగోళ్ల మురళీ యాదవ్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పైతర బూత్ అధ్యక్షులు కోరంపల్లి సురేష్, కుమ్మరి భిక్షపతి, మండల జనరల్ సెక్రటరీ పుట్టి ప్రకాష్, ప్రవీణ్, ఆంజనేయులు, మాణయ్య, పున్ని దాస్ తదితరులు ఉన్నారు.

## మల్లన్న అలయానికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి అదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు భారీగా తరలిరావడంతో అలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు స్వామి వారికి నిత్య పూజలు, పట్నాలు, అభిషేకం, కళ్యాణం, బోనాలు తలనీలాలతో మొక్కులు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందుల కలగకుండ ఈవో బాలాజీ తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, సూపరిటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. కాగా సౌత్ సెంట్రల్ రైల్వేల హైదారాబాద్ అధికారులు, సిబ్బంది స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్‌రూరల్, నవంబరు5, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టు నియామమం కోసం అర్హులైన పోస్ట్ గ్రాడ్యుయేట్, నెట్, సెట్, పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో పాటు ధరఖాస్తులను ప్రభుత్వ కళాశాల కార్యాలయంలో ఈనెల 7వ తేదీ సాయంత్రంలోగా అందించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 8వ తేదీన ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## విజ్ఞాన్, శాతవాహన జూనియర్ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు మోహన్‌నాయక్**

**హుస్నాబాద్, నవంబరు 5, ప్రభృతవార్త :**

హుస్నాబాద్ పట్టణంలో గతంలో నిర్వహించిన విజ్ఞాన్, శాతవాహన జూనియర్ కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాలలు మూతపడిన తర్వాత అందులో చదువుకున్న విద్యార్థుల రికార్డులను నిబంధనల ప్రకారం డిఐఈవో, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అప్పగించాల్సి ఉండగా రికార్డులు వారివద్దనే ఉంచుకున్నారని అదే కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా వెరిఫికేషన్‌కొరకు కావాల్సిన రికార్డు, బోనఫయిడ్ సర్టిఫికెట్లను వారికి ఇవ్వాలని వెళ్తే ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు నునావత్ మోహన్‌నాయక్. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ కళాశాల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి అభినందనీయం

**లక్ష్మణ్ నాయక్**

**తార్నాక, నవంబర్ 5 ప్రభాతవార్త:** బంజారాల అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి అభినందనీయ మని తమ మద్దతు బీఆర్ఎస్‌కె ఉంటుందని ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగా శాఖ రాష్ట్ర అధ్యక్షులు బదావత్ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ.యూలో మాట్లాడుతూ గిరిజనులకు సీఎం కేసీఆర్ ఇస్తున్న సంక్షమ పథకాలకు తాము ఆకర్షితులమై ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతునివ్వడంతో పాటు తాము ప్రచారం చేస్తామని వెల్లడించారు. తండాల్లో మా రాజ్యం అని 2456 తండాలను గ్రామ పంచాయితీలుగా చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి తమ జీవితాల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకొని బ్రతుకుతున్న పోడు భూములకు హక్కు పత్రాలను ఇచ్చి వారి బతుకుల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. తమ అభివృద్ధి కోసం కృషి చేసిన బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు డా. కరాటే రాజు నాయక్‌లకు తమ కృతజ్ఞతలన్నారు. కరాటే రాజు ఆద్వర్యంలో 33 జిల్లాల్లో 100 నియోజక వరాల్లో ప్రచారం చేసి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు తీర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రవీందర్ రాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి సివా నాయక్, ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్‌తో పాటు 22 జిల్లాల అధ్యక్ష్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మారథాన్‌లో పాల్గొన్న సచిన్ టెండూల్కర్

**హైదరాబాద్ నవంబరు 5 ప్రభాతవార్త** గచ్చిబౌలి స్టేడియంలో హైదరాబాద్ ఆఫ్ మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచిన్‌తో పాటూ బ్యాట్మింటెన్ కోచ్ పుల్లెల గోపిచంద్ పాల్గొని సందడి చేశారు. ఈ సందర్బంగా జెండా ఊపి 20కె, 10కె, 5కె విభాగాలత్లో మారథాన్ నిర్వహించారు. సచిన్, గోపిచంద్‌తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున యువత ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్పంచుకోవడం, ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## వ్యక్తిగత దూషణలు, విమర్శలు నేరమే

## ఉల్లంఘునులపై పౌరులు ఫిర్యాదు చేయొచ్చు

**హైదరాబాద్ నవంబరు 5 ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది. ఎన్నికల వేడి రాజుకుంది. పార్టీలు ప్రకటించిన అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేస్తున్న వారు ప్రచార పర్వానికి సిద్ధమయ్యారు. కొన్ని నియోకవర్గాల్లోని కొందరు అభ్యర్థులు లక్ష్మణరేఖ దాటుతున్నారు. ఇటీవల కుత్బుల్లాపూర్‌లో ఒక టీవీ ఛానల్ నిర్వహించిన అభ్యర్థుల చర్చా వేదికగా ఇరు పార్టీల అభ్యర్థులు వాగ్వాదం..దాడుల వరకు వెళ్లడం తీవ్ర చర్చనీయాంశమైంది. తాము గెలిస్తే ప్రజలకు, సమాజానికి ఎటువంటి ఉపయోగకర పనులు చేస్తామో చెప్పుకోవాలి. ఇలా కాకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం, కుల, మత పరమైన ఉద్రేకాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం నిషేధం. అభ్యర్థు లెవరైనా అలా ప్రవర్తిస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. దీనికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు, యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

**అభ్యర్థులూ..హద్దులు దాటొద్దు..**

-అప్పటికే ఉన్న విభేదాలను మరింత రెచ్చగొట్టేలా, పరస్పర ద్వేషాన్ని పెంచేలా ప్రసంగించడం, కులాలు, జాతుల మధ్య మతపరమైన, భాషాపరమైన ఉద్రేకాలను సృష్టించేలా ఏ పార్టీ అభ్యర్థులు ప్రవర్తించకూడదు.

-ప్రత్యర్థి పార్టీ విధానాలు, కార్యకలాపాలపై మాత్రమే విమర్శలు పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితంపై విమర్శలు పరిహరించాలి. అనవసర ఆరోపణలు, వక్రీకరణలపై విమర్శలు చేయకుండా ఉండాలి.

## తెంగాణలో ఓట్ల వ్యాపారాన్ని అరికట్టండి

**డబ్బు, మద్యం, ప్రలోభాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**సిఈవోకు ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక విజ్ఞప్తి**

**సైఫాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ఓట్ల వ్యాపారాన్ని పూర్తి అరికట్టాలని సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ప్రతినిధులు రాష్ట్ర ఎన్నికలప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆలిండియి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ కే.కోటేశ్వర్‌రావు, తెలంగాణరాష్ట్ర జర్నలిస్ట్సల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంచిన్న వెంకటేశ్వరరావు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం వెంకటేశ్వర్లు తదితరు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

**ఇంటింటి ప్రచారంలో అర్చనారెడ్డి**

**పూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంకోసం అహర్నిషలు కృషిచేసే తన సోదరుడు పరిగి బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డిని తిరిగి ఆశీర్వదించాలని అతని సోదరి అర్చనారెడ్డి అభ్యర్థించారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, మిషన్‌భగీరథ తదితర ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చూశామని వివరించారు. ఎమ్మెల్యేగా పనిచేసిన తన సోదరుడి పనితీరు బాగుండడంవల్లనే మళ్లీ బిఆర్ఎస్‌పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేసిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపించుకొని మిగిలిపోయిన అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసి మేఘమాలగుప్తా, మండల పరిషత్తు మాజీ వైస్ ప్రెసిడెంట్ మాణిక్యంగౌడ్, ఎంపిటిసి యాదమ్మ, మండల పార్టీ నాయకులు అమీర్‌అలీ, సయ్యద్ గౌస్, పోచయ్య, నరేష్, షయబాన్, వలువురు యువజన, మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి తదితరులు



ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న దృశ్యం

## హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం అందించిన రంగధాంపల్లి రెడ్డి సంఘం నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డుకు చెందిన కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డిల అధ్వర్యంలో అదివారం మంత్రి హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసి మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సుకు అందించారు. ఈ సందర్భంగా రేణుక తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజనర్సులు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ ఆశీస్సులతో మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రానికే అదర్శంగా నిలుపారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత బిఆర్ఎస్ సర్కారుకే దక్కుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో లక్ష 50 వేల మెజార్టీని అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన బిఆర్ఎస్ సర్కారుకు అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ దుర్గారెడ్డి, ముత్యాల కనకయ్య, వంగ అంజిరెడ్డి, నిమ్మ మధుసూదన్‌రెడ్డి, వంగ వెంకటరాంరెడ్డి, నిమ్మ ప్రతాప్‌రెడ్డి, నిమ్మ కిష్టరెడ్డి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ సాయిరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, నిమ్మ ముత్యంరెడ్డి, వంగ రాజిరెడ్డి, వంగ రాజశేఖర్‌రెడ్డి, చెప్యాల శ్రీకాంత్రెడ్డి పాల్గొన్నారు.



ఓటర్లకు మెనిఫెస్టో గురించి వివరిస్తున్న మోహన్‌రెడ్డి

## కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**రాయపోల్, నవంబర్ 5 ప్రభాతవార్త :** కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీటితో గెలిపించాలని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నేత మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. అదివారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది సంవత్సరాలుగా బీఅర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో పాటు మెనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రైతుబంధు మండల అధ్యక్షుడు మున్నా, ఎల్కల్ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు ఇప్ప దయాకర్, పాల రామాగౌడ్, తీగుళ్ల స్వామి, కుమార్, గణేష్, బుజ్జి, మధు, ప్రభాకర్, రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరు : ఎమ్మెల్యే

**రాయపోల్, నవంబర్ 5 ప్రభాతవార్త :** పువ్వు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు అన్నారు. అదివారం రాయపోల్ మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, వడ్డేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.బీఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపొవద్దని సూచించారు. పువ్వు గుర్తుకు ఓటేసి తనని మరోసారి ఆశిర్వదించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, నాయకులు రాజాగౌడ్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, నీల స్వామి, గజ్వేల్ రాంచంద్రం, సత్యపాల్‌రెడ్డి, మన్నె ఆంజనేయులు, తలారి నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ మైనార్టీలు

**తొగుట, నవంబర్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామాచేసి దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి శ్రీనివాస్‌రెడ్డి కండువకప్పి పార్టీలోకి అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.పార్టీలో చేరినవారిలో ఉస్మాన్, గౌస్,మదార్, బిలాల్, షాదుల్లా, చెట్టి కృష్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, పార్టీ నాయకులు గాంధారి లతానరేందర్‌రెడ్డి, అక్కం స్వామి,గంట రేణుక రవీందర్, బుర్ర నర్సింహులుగౌడ్,స్వామి, భూపాల్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**బెజ్జంకి, నవంబర్ 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అదివారం పార్టీ కార్యాలయంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపికి చెందిన పలువురు నాయకులు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామోదర్, శ్రీనివాస్‌రడ్డి, రవి, వెంకటేశ్వరరావు, రామకృష్ణరెడ్డి, శరత్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి యువకులు



బిఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబర్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేగంపేట, రాంసాగర్, తలార్వానిపల్లి, బెజ్జంకి గ్రామాల్లోని కాంగ్రెస్, బిజెపిలకు చెందిన పలువురు యువకులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రసమయి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిన బిఆర్ఎస్ సర్కారుకు మరోసారి అందరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కర్కపట్లలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో కెసిఆర్ లక్షకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిచి మూడోసారి సిఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్సింలు, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, నాయకులు తుమ్మల కనకయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అప్సర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు భాస్కర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్, సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, భాస్కర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, నాయకులు సంతోష్‌రెడ్డి, సాయిని మహేష్, అజయ్‌రెడ్డి, పత్తి బాబు, అంజయ్య, మహేష్, సాయి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కర్కపట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు

# దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**



మాట్లాడుతున్న రాజమౌళి

**గజ్వేల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):**
దేశం మొత్తం తెలంగాణలో జరగబోయే ఎన్నికల వైపు చూస్తోందని, గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సిఎం కెసిఆర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని, జరగబోయే ఎన్నికల్లో లక్షకుపైగా మెజార్టీ ఇచ్చి హ్యాట్రిక్ విజయాన్ని కానుకగా ఇద్దామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, మాజీ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డిలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో గజ్వేల్‌లో ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని అన్నారు. రైల్వేలైన్ నిర్మాణం, జిల్లా ఆసుపత్రి, స్త్రీ శిశు సంక్షేమ ఆసుపత్రి, మహతి ఆడిటోరియం, సకల వసతులతో కూడిన సమీకృత మార్కెట్, ప్రభుత్వ భవన సముదాయం, ఎడ్యుకేషన్‌హబ్ వంటి పనులు మచ్చుతునకలుగా నిలుస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకు ధీటుగా స్వల్ప వ్యవధిలోనే గజ్వేల్ రూపుదిద్దుకోనుండగా, అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు ముందుకు రావడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు రజితగౌడ్, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ గుప్త, నేతలు శ్రీనివాస్, కొట్టాల యాదగిరి, విరాసత్ అలీ, సత్యనారాయణగుప్త, బొగ్గుల సురేష్, హైదర్ పటేల్, మల్లేశంగౌడ్, నర్సింగరావు, అమరేందర్‌రావు, రమణారెడ్డి, జయరాంరెడ్డి, విద్యాకర్, నారాయణరెడ్డి, అత్తెల్లి రవీందర్, ప్రవీణ్, బిక్షపతి, అజర్, సంపత్, ప్రమోద్, మోయిన్, దాసు, మహిళా నాయకులు బాలమణి, రజియా, ఫర్జాన తదితరులు పాల్గొన్నారు.



శ్రీగిరిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాదాసు శ్రీనివాస్

## మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ప్రగతి చక్రాలు అని, మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్ళాలని, ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఆందోళనకు గురిచేసి మాయమాటలు చెప్తారని, వాటిని మనమందరం తిప్పికొట్టాలన్నారు. సిఎం కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి దాసరి అమరావతి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, సమన్వయ సమితి సభ్యులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహ్మారెడ్డి, రఘుపతిరెడ్డి, చిన్నమల్లయ్య, భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, అక్కారం సర్పంచ్ బాల్‌చంద్రం, రవీందర్‌రెడ్డి, బాలరాజు, కుమార్‌గౌడ్, బాపిరెడ్డి, సత్యనారాయణ, సాజిద్, పొట్ట మల్లేశం, కన్నా, ఎల్లం, యాదగిరి, నాగరాజు, వడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్‌రావుతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యం



లింగుపల్లిలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మిరుదొడ్డి, నవంబర్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల లాగా దుబ్బాక అభివృద్ధి చెందాలంటే బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావును మరో సారి గెలిపిస్తేనే సాధ్యమవుతుందని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. అదివారం మండల పరిధిలోని మల్లుపల్లి, లింగుపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాతే దుబ్బాకలో అభివృద్ధి మొదలైందన్నారు. బిజెపికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధారెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్, నవీన్, శంకర్, బాలకృష్ణ, భిక్షపతి, నాగరాజు,రంగారెడ్డి, పర్శరాములు,రాము, అజయ్ పాల్గొన్నారు.
బిఆర్ఎస్ సర్కారు పథకాలు దేశానికి అదర్శంగా నిలిచాయి

## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

**ములుగు, నవంబర్ 5 (ప్రభాతవార్త):**
మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాము అండగా నిలుస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మైనార్టీ యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జుబేర్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని కెఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి, జుబేర్‌లు మాట్లాడుతూ ములుగు మండలంలో ఎవ్వరికీ ఆపద వచ్చినా మావంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని, రాబోయే కాలంలో కూడా మేము అందరికి అందుబాటులో ఉండి సహాయం అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హరిబాబు, మాజీ ఉపసర్పంచ్ కరుణాకరరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు జాలిగామ దశరథ, నాగేష్, కనకయ్య, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేస్తున్న అంజిరెడ్డి, జుబేర్



బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

## భారీగా బిజెపిలో చేరికలు

**కొండపాక, నవంబర్ 5, ప్రభాతవార్త :** గజ్వేల్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొండపాక మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఎర్రవల్లి, కొండపాక, లకుడారం, బొబ్బాయిపల్లి, తిప్పారం, బందారం, సింగారం, చిన్న కిష్టాపూర్ తదితర గ్రామాల నుండి 200 మంది బిజెపిలో చేరినట్లు ఉమ్మడి బిజెపి మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి



పిటి వెంకటపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**కొండపాక, నవంబర్ 5, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి జరిగిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని పిటివెంకటపూర్, ఎల్లయగూడెం గ్రామాల్లో సర్పంచ్ కల్పన స్వామి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ తరపున ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ వచ్చాక గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. కార్యక్రమాల్లో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సర్పంచులు కర్రోళ్ల కనకయ్య, కిరణ్ కుమార్‌చారి, బచ్చలి మహిపాల్, దశరథం, కొల శ్రీనివాస్, వైస్ ఎంపిపి సోమి భగవత్, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ లక్షణరాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ అమర్, నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు, మధుసూదన్‌రెడ్డి, నరేందర్, కందూరి ఐలయ్య, మాజీ సర్పంచ్ ఐలం శివ, ఈగ స్వామి, దేవి నర్సింలు, రాజలింగం, కొల రవీందర్, ఉపేందర్, సోమి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి కెసిఆర్‌ను సిఎం చేసుకుందాం : బట్టు అంజిరెడ్డి

**ములుగు, నవంబర్ 5 (ప్రభాతవార్త):** రాష్ట్రానికి మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ములుగు మండలం వాగునూతి, క్షీరసాగర్ గ్రామాల్లో సర్పంచ్‌లు వెంకటేష్‌యాదవ్, యాదమ్మ నర్సింహ్మారావు, ఎంపిటిసి కొన్యాల మమత బాల్‌రెడ్డిల ఆధ్వరనయంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం క్షీరసాగర్ గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు అంజిరెడ్డి, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు సిఎం కెసిఆర్ అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల బాబుగౌడ్, జిల్లా కో-ఆప్షన్‌సభ్యుడు సయ్యద్‌సలీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణేష్‌గుప్త, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వంగ అక్షితరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి లింగ హరిబాబు, ఎస్సీ సెల్ మండల నాయకుడు సాదుల శంకర్, బాలరాజు, కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి తారక సురేష్, మాజీ సర్పంచ్ వెంకటేశంగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరశురాములు, ఏఎంసి డైరెక్టర్లు బాపురెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

# అభివృద్ధిలో నెంబర్-1 తెలంగాణ రాష్ట్రం

**బిఆర్ఎస్ మండల ఇన్‌ఛార్జి రాధాకృష్ణశర్మ**



జగదేవ్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రాధాకృష్ణశర్మ

**జగదేవ్‌పూర్, నవంబర్ 5 (ప్రభాతవార్త):**
రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టాక దళారి వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని జగదేవ్‌పూర్ మండల ఎన్నికల ఇన్‌ఛార్జి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి కెసిఆర్‌ను మళ్ళీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, పెన్షన్లు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా అర్హులైనవారికి అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలో నెం.1గా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని, గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు కేటాయించారని అన్నారు. అభివృద్ధిని కాంక్షించే నాయకుడు కెసిఆర్‌ను త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి, మండల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు దుబ్బాక కుమార్, పిట్టల రాజు, యాదవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగని ఐలయ్య, ప్రధాన కార్యదర్శి రాములు, బిఆర్ఎస్ రైతు విభాగం ఉపాధ్యక్షుడు జంబుల దేశాయ్‌రెడ్డి, బిసిసెల్‌ఉపాధ్యక్షుడు కదుర్ల అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గౌరారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు

## తెలంగాణలో ఢిల్లీ పెత్తనాన్ని సహించేదిలేదు

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

**వర్గల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఢిల్లీ పెత్తనాన్ని సహించేదిలేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఎంపిపి లతారమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని పార్టీలు కులాలు, మతాలు, వర్గాల పేరిట విభజించి పాలిస్తుండగా, ప్రజలు సంఘటితంగా ఉండి వాటిని తిప్పికొట్టాలని సూచించారు. పేదల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని సిఎం కెసిఆర్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, రైతుబంధు చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆపరేటీవ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి పోచయ్య, నేతలు మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, కేశవరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మురళిగౌడ్, కనకరాజు, కృష్ణగౌడ్, డాక్టర్ గణేష్, లోకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేస్తాం.. బిఆర్ఎస్‌ను ఎదుర్కొంటాం



మాట్లాడుతున్న పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేటలో పార్టీ నేతలమంతా సమిష్టిగా బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొంటామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేటలో అదివారం ఆయన మాట్లాడుతూ, సిద్దిపేటను అభివృద్ధి చేశామని గొప్పలు చెపుకుంటున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మరి నిరుద్యోగ సమస్య ఎందుకు ఉందో తెలపాలన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో సిద్దిపేటకు ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్మించే భవనాలకు ఇతర ప్రాంతాల కూలీలకే అవకాశం కల్పిస్తూ స్థానిక కూలీలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, గూడూరి శ్రీనివాస్, మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), మీసం నాగరాజు, మీసం మహేందర్, కలీమొద్దీన్, గయాజుద్దీన్ సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

## గజ్వేల్ సమావేశానికి తరలివెళ్లిన బిజెపి నేతలు



గజ్వేల్‌కు తరలివెళ్తున్న మర్కుక్ మండల బిజెపి నేతలు

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన బిజెపి సమావేశానికి మర్కుక్ మండల పరిధిలోని బిజెపి నేతలు సీనియర్ నాయకుడు సింగం సత్తయ్య ఆధ్వర్యంలో మండలకేంద్రం నుండి బైక్‌లపై ర్యాలీగా వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు సింగం సత్తయ్య, మర్కుక్ ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డిలు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ప్రజలందరూ కమలం గుర్తుకు ఓటువేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. తరలివెళ్ళిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు రాజేందర్‌సింగ్, నాయకులు మల్లేశ్, అంజిరెడ్డి, పత్తి మహేష్, వెంకట్‌గౌడ్, కిషోర్‌రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, బిజెపి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

**కోహెడ, నవంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజపల్లి గ్రామానికి చెందిన యువనాయకుడు న్యాయవాది అన్నాడి జీవన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాంరాం చెప్పి మాజీ ఎంపి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో అదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అమలు పర్చిన అరు గ్యారెంటీల పథకాలకు అకర్షితుడనై బిఅర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అలాగే జీవన్‌రెడ్డితోపాటు మరో వంద మంది పార్టీలో చేరారని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో 50 మంది పార్టీలో చేరారు. వరికోలు గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి, వింజపల్లి బద్దం తిరుపతిరెడ్డి అనుచరులు వంద మంది పార్టీలోచేరారు. ఎర్రగుంటపల్లి ఉప సర్పంచ్ చిట్యాల కొమురవ్వ మల్లయ్య, బిఅర్ఎస్ యువనాయకుడు నాగు అంజనేయులు, బిజెపి నాయకులు నాగు ప్రేమ్‌చంద్, గంప రాములు, శ్రీనివాస్, సతీష్‌కుమార్, రజనీకాంత్, చంద్రయ్య, శివ, తంగళ్లపల్లి మాజీ ఎంపిటిసి కత్తి నర్సయ్యలతో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద ధర్మయ్య, చెట్టి సుధాకర్, కనకారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొల్చారం, నవంబర్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన కోరంపల్లి లక్ష్మి కుటుంబానికి పైతర గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారెల్లి అనిల్, అష్రఫ్, భూమయ్య, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పోయిన చరవాణి లభ్యం

**చిన్నశంకరంపేట, నవంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన భూపాల్ నెల రోజుల క్రితం రామాయంపేట నుండి గ్రామానికి వస్తుండగా తన చరవాణిని పోగొట్టుకున్నాడు. బాధితుడు సీఈఐఆర్‌లో ధరఖాస్తు చేసుకోగా స్థానిక ఎస్ఐ నారాయణ విచారణ చేపట్టి పోయిన చరవాణిని కనిపెట్టి భూపాల్‌కు అందించాడు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట మండల పరిధి లోని దామరచెరువు, కల్హేర్ మండల పరిధిలోని మాసాన్‌పల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. నెల రోజులపాటు ప్రతి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు సైనికుల్లా పనిచేసి 30 జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టరు అలి, ఎంపిపీ అధ్యక్షురాలు గుర్రపు సుశీల అంజయ్య, పెద్దశంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, కల్హేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, దుర్గారెడ్డి, గ్రామ సర్పంచ్ కమలమ్మ, ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్, ఖేడ్ మాజీ ఎంపీటీసీ ముజమిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరికలు:**
కాంగ్రెస్, బిజెపినుంచి 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.



మహిపాల్‌రెడ్డికి మద్దతు పలుకుతున్న బొంబాయి కాలనీ యువత

## ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరిన యువకులు

**రామచంద్రాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించిన యువత నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలోనూ ప్రధాన భూమిక పోషిస్తున్నారని పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిల్లు, కార్తీక్, శ్రీకాంత్, ప్రమీల తదితరులు అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలోచేరగా మహిపాల్‌రెడ్డి కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెనుముఖ యువత అని, రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్నారు.

**బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన అగ్నికుల క్షత్రియులు**



ఆత్మీయ సమ్మేళనను దీప ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియ కులస్థులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీగార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనాన్ని దీప ప్రజ్వలనచేసి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనమండలి చైర్మన్ వి.భూపాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియులు మద్దతు పలకడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు టివిరావు, బి.ప్రసాద్, రామకృష్ణ, కాంతారావు, వెంకటరెడ్డి, కొండద, కృష్ణ, పృథ్వీరాజ్, డైరెక్టర్లు ఐలేష్, ప్రమోద్‌గౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

**-మాచిరెడ్డిపల్లి ప్రచారంలో మాణిక్‌రావు**



మాచిరెడ్డిపల్లి ప్రచార సభలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికలప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామానికి చేరుకున్న మాణిక్‌రావును గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మరోమారు అవకాశం కల్పించాలని ఇంటింట ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మండల ఎన్నికల ఇంచార్జి రామకృష్ణారెడ్డి సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవికిరణ్, సర్పంచ్ రమేష్, ఎంపిటిసి శ్రీనివాస్, నాయకులు భూమయ్య, సుభాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కోహీర్ మాజీ సర్పంచ్ కలిం హస్నన్, ఆనంద్, సాయి, ప్రణీత్‌రెడ్డి, సందీప్, ఖలీద్, అజ్మత్, ప్రేమరాజ్, ముద్దశిర్, రాజేందర్, వహీద్, మొఘలయ్య, మాజర్, దత్తు, ఇస్మాయిల్, అజీమ్, శ్రీనివాస్, సంగన్న, వీరన్న, డేవిడ్, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వానికి అంతం పలుకుదాం : తూర్పు జయరెడ్డి



కొండాపూర్‌లో ఇంటింటి ప్రాచారంలో తూర్పు జయరెడ్డి

**కొండాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** అవినీతి ప్రభుత్వానికి అంతం పలకాల్సిన అవసరం ఉందని మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తూర్పు జయరెడ్డి అన్నారు. గ్రామంలోని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జయరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను, మెనిఫెస్టోపై విరించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టడానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని ఎండగట్టాలన్నారు.

**మాందాపూర్‌లో ఘన స్వాగతం...**
మండలంలోని మాందాపూర్ గ్రామానికి ఎన్నికల ప్రచారం నిమిత్తం చేరుకున్న తూర్పు జయరెడ్డికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో జయరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్ కృపకుమార్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్, నాయకులు వెంకటేశం, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, గంగారం, మల్లేశం, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహబూబ్, టి.రాజు, విష్ణువర్ధన్‌రెడ్డ, టీ.అంజయ్య, పి భాస్కర్, హనుమంత్‌రెడ్డి, గోపాల్, గంగారం, నర్సింలు, కాంతయ్య పాల్గొన్నారు.

## కరాటేలో మెదక్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినిల ప్రతిభ

**మెదక్ అర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే టౌర్నమెంట్‌లో మెదక్ బాలికల పాఠశాలకు చెందిన మెహరిన్, ప్రీతిలు కటాస్ విభాగంలో బంగారు పతకాలు సాధించారని రెన్‌జూకీ షోటోకాన్ కరాటే గ్రాండ్ మాస్టర్ నగేష్ తెలిపారు. వీరు మాస్టర్ శ్రీనిధి వద్ద కరాటే శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు ఆత్మ రక్షణ విద్య అవసరమని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అమ్మాయిలకు రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షా ప్రశిక్షన్ పేరుతో మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ గాజుల మహేష్ పాల్గొన్నారు.



పతకాలతో విద్యార్థినిలు



గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్తున్న గిరిజనులు

## గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన గిరిజనులు

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని కంచర్లయాదవ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడానికి కొల్చారం నుండి శ్రీనునాయక్, రెడ్యా నాయక్, కిషన్, బంజారా నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమ్మేళనంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

**పటాన్‌చెరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో చిన్నకంచెర్ల, క్యాసారం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ విజయానికి సైనికుల వలే కృషి చేయాలని కోరారు. పలు గ్రామాల నుండి శాలివాహన, కుమ్మర సంఘం సభ్యులు, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బాయికాడ అనంతయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నే సుధాకర్, శ్రీకాంత్, రాజు, నర్సింగరావు, నాగరాజు, అబ్బు, కలీం, నవీన్, ఆబిద్, నరసింహ, వెంకటేష్, గిరిబాబు, అశోక్, జంగయ్య, గంగారాం తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, నారాయణ రెడ్డి, రాజు, ఎంపీటీసీలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి చెందడంతోనే వ్యాపారాలు వస్తున్నాయి

**-నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి**

**శివ్వంపేట, నవంబర్5 ప్రభాతవార్త:** రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందనే ఉద్దేశంతోనే ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారాలు వస్తున్నాయని నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునితారెడ్డి అన్నారు. ఆదివారం శివ్వంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో మాతాజీ హార్డ్‌వేర్ షాప్‌ను సర్పంచి బోళ్ల భారతిభిక్షపతి, ఉపసర్పంచి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వ్యాపార సంస్థలకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను అందించాలని సూచించారు. ఎక్కడో దూర ప్రాంతాలకు వెళ్లి అవసరమైన వస్తువులను తెచ్చుకోకుండా గ్రామంలోనే అన్ని రకాల వస్తువులు దొరకడం సంతోషించదగ్గ విషయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కమిటీ చైర్మన్ బోళ్ల ఆంజనేయులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్రంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, యుద్ధంరెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, వాటికి వీరారెడ్డి, మల్లేష్ యాదవ్, బుచ్చిరెడ్డి, కాలురాం చౌహాన్, రమేష్ సిర్వి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, నవంబరు 5, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, కుంకుమార్చన పూజాకార్యక్రమాలు ఆలయ అర్చకులు శంరన శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఇఒ మోహన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు.



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో భవాని మాత)



చిన్నశంకరంపేటలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్రబలగాలు

## పట్టణంలో సాయుధ బలగాల కవాతు

**చిన్నశంకరంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఆదివారం రామాయంపేట సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో చిన్నశంకరంపేట పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణ పుర వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజలందరికి పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైఆర్యన్ని కల్పించడానికి పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పట్టణ ఎస్ఐ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జిన్నారంలో రెండవ రోజు బిజెపి ఇంటింటి ప్రచారం



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న నందీశ్వర్‌గౌడ్

**పటాన్‌చెరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** జిన్నారం మండలంలో బిజెపి రెండవ రోజు ఇంటింటి ప్రచారంలో భాగంగా కొడకంచి గ్రామం నుండి ప్రారంభమై మాదారం, నల్తూరు, లక్ష్మీపతి, గూడెం, వావిలాల గ్రామాల ప్రచారంలో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి టీ.నందీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగరావు, ప్రతాప్‌రెడ్డి, రాజురెడ్డి, జగన్‌రెడ్డి, సుధాకర్ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గిరిజనులు

**శివ్వంపేట, నవంబర్5 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో నర్సాపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన వాకిటి సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా నర్సాపూర్‌లోని కంజర్ల శంకర్ యాదవ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలంలోని అన్ని గిరిజన తండాల నుండి గిరిజన నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమణాగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఆయన అన్నారు. రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాలంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు గూడూరు యాదాగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, వాకిటి వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుగులోత్ గోవింద్‌నాయక్, సర్పంచులు సోని రవినాయక్, రంగీలా ఆంజనేయులు, రాజు, చెన్నా నాయక్, ధనావత్ శేఖర్, తుక్యా నాయక్, మెగావత్ రవి, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహాన్, నాయకులు విజయ్ సింగ్, మాలోత్ మదన్‌లాల్, రాజేందర్ నాయక్, కిషన్ నాయక్, గన్యా నాయక్, హరిజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకోసం దరఖాస్తులకు ఆహ్వానం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 5, ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన రామాయంపేట డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, తెలుగు, పొలిటికల సైన్స్, హిస్టరీ, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, కామర్స్, కెమిస్ట్రీ, బోటనీ, నర్సాపూర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ అధ్యాపకుల పోస్టుక్సోం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో నెట్/సెట్/పిహెచ్‌డి కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50శాతం, బీసీ అభ్యర్థులు 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 8న సాయంత్రం 5 గంటలలోపు మెదక్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 9న ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి చంట్రి క్రాంతికిరణ్

## పెద్దగోపులారంలో క్రాంతికిరణ్ ప్రచారం

**మునిపల్లి, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దగోపులారంలో ఆదివారం బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న క్రాంతికిరణ్‌ను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రాంతికిరణ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఆర్ఎస్ మెనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దగోపులారం గ్రామ సర్పంచ్ కీర్తి కుమారిపై భౌతిక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రౌడియిజానికి నిదర్శమన్నారు. దాడులు, దౌర్జన్యానినికి పాల్పడేవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కీర్తి కుమారి, జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, ఎంపిపి గౌడిగామ శైలజ శివశంకర్, ఎంపిసి వైస్ చైర్మన్ నారాయణ, మాజీ ఎంపిపి చెంద్రన్న, మాజీ మైనార్టీ అధ్యక్షులు కుతుబుద్దీన్, రైతు బంధు మండల అధ్యక్షులు పరశురాంగౌడ్, గ్రామ రైతు బంధు అధ్యక్షులు నీతి అంజన్న, మాజీ సర్పంచ్ బక్కన్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు శివశంకర్, శశికుమార్, అల్లం నవాజ్‌రెడ్డి, సిద్దయ్య, ఆంజనేయులు, పృథ్వీ, విఠల్ పాల్గొన్నారు.

## గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

**-కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్**



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధి, నాగులకట్ట, గడి తదితర ప్రాంతాల్లో చంద్రశేఖర్ మొదటిసారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మాణిక్‌ప్రభు వీధిలోని ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, ఎంజి రాములు యాదవ్, కండెం నర్సింలు, కండెం సుజాత, తైహెరా బేగం, అనంత్ నవాన్ కుమార్, ఎంజి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ ఎవరికిచ్చినా శాసన సభకు పంపుతాం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్**

**మనూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని గుర్తించిన శాసనసభ తలుపులు తట్టేల ఆశీర్వదించి పంపుతామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్‌రావు పాటిల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి కాంగ్రెస్ టికెట్‌ను మాజీ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, టిపిసిసి ఉపాధ్యక్షులు పి సంజీవరెడ్డి ఆశిస్తున్నారని, పార్టీ అధిష్ఠానం ఎవరికి బీఫాం అందచేసిన గెలిపిస్తామన్నారు. శాసనసభ అభ్యర్థులు నామినేషన్‌లు వేసే కార్యక్రమం ప్రారంభమై 4 రోజులు గడుస్తున్నా అభ్యర్థిని ప్రకటించకపోవడం కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని, బిఆర్ఎస్ నాయకులు ఇదే అదనునగా తీసుకుని ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. పార్టీ అధిష్ఠానం ఇప్పటికైనా స్పందించి అభ్యర్థిని ప్రకటించాలని వినతి చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన రుక్మారెడ్డి

**పాపన్నపేట, నవంబరు 5, ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు రుక్మారెడ్డి శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా పనిచేసిన రుక్మారెడ్డి మొదట టిడిపిలో, టిఆర్ఎస్‌లో కొనసాగారు. మైనంపల్లి రోహిత్ సమక్షంలో రుక్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్‌కు మద్దతుగా నరసింహగౌడ్ ప్రచారం



మాట్లాడుతున్న నందారం నరసింహగౌడ్

**అమీన్‌పూర్, నవంబర్ 5 ప్రభాతవార్త:** పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం 12వ వార్డు శ్రీకృష్ణదేవరాయ కాలనీ ఫేస్-1, లక్ష్మీసాయి మీడోస్ కాలనీల్లో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ సహకారాలు అందించాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎస్ఎన్‌జీ టీంసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిజెపితోనే సుస్థిర అభివృద్ధి



గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరుతున్న యువకులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** బిజెపితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధి చందంపేట గ్రామంలో 50 మంది యువకులు, రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రధానమంత్రి మోడీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పోగుల రాజు, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, జిల్లా ఉపాధ్యక్షులు దత్తు ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి దశరథ్, సీనియర్ నాయకులు నర్సింలు, శక్తి కేంద్రం ఇంచార్జి కరుణాకర్, యువమోర్చా నాయకులు మధు, మరియు బూత్ అధ్యక్షులు నరేష్, శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నగొట్టిముక్కులలో ఆటో డ్రైవర్ అదృశ్యం

**శివ్వంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త:** ఆటోడ్రైవర్ అదృశ్యమైన సంఘటన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ రవికాంత్‌రావు కథనం ప్రకారం చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన కర్రె బాబు(28) కొంతకాలంగా ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అక్టోబర్ 31న ఉదయం ఆటో(టీఎస్ 35 టీ 5195)ను తీసుకొని కర్రె బాబు ఇంటి నుండి వెళ్లి సాయంత్రం ఇంటికి రాలేదు. రాత్రి 8 గంటల సమయంలో అతడి భార్య సుమలత ఫోన్‌చేయగా కిరాయికి వెళ్లానని, రేపు ఉదయం ఇంటికి తిరిగి వస్తానని చెప్పినట్లు ఆయన తెలిపారు. తరువాత బాబుకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుందని, అప్పటి నుండి బాబు ఆచూకీ కోసం అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపారు.

# మంచి మనస్సుతో ఒక్కసారి అవకాశం కల్పించండి

**బీఎస్పీ అభ్యర్థి మహమ్మద్ అలా ఉద్దీన్ పాటిల్**



మాట్లాడుతున్న బీఎస్పీ అభ్యర్థి మహమ్మద్ అలా ఉద్దీన్ పాటిల్

**నారాయణఖేడ్, నవంబర్ 5 ప్రభాతవార్త:** మంచి మనస్సుతో నారాయణఖేడ్ నియోజక వర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలా ఉద్దిన్ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టరు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ 25 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ఖరారు చేశారు. అందులో నారాయణఖేడ్ అసెంబ్లీనియోజక వర్గం నుంచి మహమ్మద్ అలావుద్దిన్ పటేల్ పేరును ఖరారు చేశారని అన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కలిసి ఓటు వేసి వేరే పార్టీల నాయకులకు ఓటు బ్యాంకుతో సమాధానం చెప్పాలని ఆయన హితవు పలికారు. నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా బిఎస్పీ ఎన్నికల్లో పోటీచేసి 10,000 ఓట్లు ఏనుగు గుర్తుపై ఓటు వేసుకున్న పరిస్తితి ఈ ప్రాంత ప్రజలకు తెలిసిందేనన్నారు. నేను పుట్టి పెరిగింది మనూరు మండలంలోని ఎన్.జి.హుక్రానా గ్రామానికి చెందినవాడినని ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చానని ఆయన సూచించారు. స్వాతంత్ర్యంవచ్చి 60 సంవత్సరాలు గడిచిన నారాయణఖేడ్ నియోజక వర్గంలో మూడు కుటుంబాలకు చెందినవారే రాజ్యమేలుతున్నరన్నారు. ఇకనైనా ఈ ప్రాంత ప్రజలు నన్ను ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుష్పల అశోక్, బింసేన, పండరి, నర్సింలు, తుకారం, ర్యాకల్ నారాయణ, సంజీవ్‌కుమార్, అనిల్ కుమార్, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని బీఎస్పీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.